డిప్యూటీ సీఎం బెల్లంపల్లిలో పర్యటించాలి

బెల్లంపల్లి, ఏప్రిల్ 13 : మంచిర్యాలకు సోమవారం వస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. బెల్లంపల్లిలో కూడా పర్యటించాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేశ్ డిమాండ్ చేశారు. స్థానికంగా ఆదివారం వారు మాట్లాడారు. నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఎన్నో సమస్యలున్నాయని వివరించారు. వంద పడకల దవాఖానలో ప్రత్యేక వైద్య నిపుణులను నియమించాలని తెలిపారు. ఏడు మండలాలకు ఒకే ఒక దవాఖాన ఉన్నా వైద్య పరికరాలు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. బెల్లంపల్లిలో బస్ డిపో, ఇంజినీరింగ్ కళాశాల కల కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. డీడీలు చెల్లించిన వారికి వెంటనే పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి ఆరెపల్లి సతీశ్, నాయకులు తొగరి రాహుల్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన రిటైర్డ్ కార్మికులు

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 13 : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు ఆదివారం హైదరాబాద్‌లో కలిశారు. తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. రిటైర్డ్ అధికారులు, ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగులకు పింఛన్ పెంచాలన్నారు. సింగరేణి లాభాల బాటలో పయణించేందుకు తాము ఎంతో కృషి చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలైనా ఓఎన్‌జీసీ, నాల్కో కంపెనీల్లో విశ్రాంత ఉద్యోగులకు 5 ఏండ్లకోసారి ప్రత్యేక ఆర్థిక సహకారం అందిస్తున్నట్లుగానే సింగరేణి ఉద్యోగులకూ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసుదేవరావు, ప్రధాన కార్యదర్శి జేవీ దత్తాత్రేయులు, కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కేఆర్‌సీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాబురావు, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి వేణుమాధవ్, సత్యనారాయణరెడ్డి, శ్రీధర్‌రావు, బీఎంఎస్ నాయకులు పులి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ విడుదల

చెన్నూర్, ఏప్రిల్ 13 : అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని చెన్నూర్‌లోని అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం వారోత్సవాల పోస్టర్లను అధికారులు, సిబ్బంది విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఫైర్ అధికారి సంపత్ మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీడింగ్ ఫైర్‌మన్లు ఎస్‌కే ఇక్బాల్, వై శ్రీనివాస్, డ్రైవర్ ఆపరేటర్ రాజశేఖర్‌రెడ్డి, ఫైర్‌మన్లు గణేశ్, డీ శైలేందర్, షేర్‌అలీ పాల్గొన్నారు.

జన్నారం అగ్నిమాపక కార్యాలయంలో..

జన్నారం, ఏప్రిల్ 13 : జన్నారం మండల కేంద్రంలోని అగ్ని మాపక కార్యాలయంలో ఫైర్ ఆఫీసర్ నంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, మిక్కినేని రాజశేఖర్ వాల్‌పోస్టర్ విడుదల చేశారు. 14 నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫైర్‌మన్లు మధూకర్, బువన్‌చంద్ర, ప్రశాంత్, మహేందర్, కల్యాణ్ పాల్గొన్నారు.

ఫీడర్లపై ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్ల ఏర్పాటు

మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 13 : సుదూర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా 33 కేవీ, 11కేవీ లైన్లలో ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్లను ఏర్పాటు చేస్తున్నామని మంచిర్యాల సర్కిల్ విద్యుత్ శాఖ ఎస్ఈ వీ గంగాధర్ ఆదివారం తెలిపారు. బ్రేక్‌డౌన్, ప్రకృతి వైపరీత్యాలు, సాంకేతిక కారణాల వల్ల లైన్ మొత్తం తనిఖీ చేసే అవసరం లేకుండా విద్యుత్ అంతరాయాలు కలిగిన ప్రాంతాన్నే ఈ ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్ల ద్వారా సులభంగా, త్వరగా తెలుస్తుందని పేర్కొన్నారు. దీంతో విద్యుత్ అంతరాయాలను త్వరితగతిన పరిష్కరించవచ్చని తెలిపారు. వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరా చేయవచ్చునని పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 11కేవీ లైన్లకు 50, 33 కేవీ లైన్లకు 50 ఈ ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్లను అమర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నట్లు తెలిపారు.

వరకట్న వేధింపులకు వివాహిత ఆత్మహత్య

దండేపల్లి, ఏప్రిల్ 13 : దండేపల్లి మండల కేంద్రానికి చెందిన గంగాధరి వరలక్ష్మి (మేఘన) 38 అత్తింటి వేధింపులు భరించలేక ఆదివారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. దండేపల్లి ఎస్ఐ తహసినుద్దీన్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావుపేట గ్రామానికి చెందిన వరలక్ష్మిని దండేపల్లి మండల కేంద్రానికి చెందిన గంగాధరి మల్లేశ్‌కు ఇచ్చి 2017, మే 17న వివాహం జరిపించారు. ఆ సమయంలో కట్న కానుకల కింద రూ.4 లక్షలు, 4 తులాల బంగారం, సామగ్రి అందజేశారు. వీరికి నాలుగేళ్ల కొడుకు శ్రీకాంత్, ఆరునెలల కూతురు శరణ్య ఉన్నారు. రెండేళ్ల నుంచి భర్త, అత్తా మామ, కుటుంబ సభ్యులు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారు. ఏడాది క్రితం పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ జరిగింది. అయినా మార్పు రాలేదు. శారీరకంగా, మానసికంగా వేధించడంతో పాటు, బెదిరించారు. ఈ విషయాన్ని వరలక్ష్మి తన తల్లిదండ్రులకు చెప్పింది. సర్దిచెప్పిన తల్లిదండ్రులు ఇంటికి వచ్చి, సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తర్వాతి రోజు ఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో తల్లిదండ్రులు ఇంటికి వచ్చి, లోనికి వెళ్లగా ఇంట్లో దూలానికి చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కాగా, తమ కూతురిని శారీరకంగా, మానసికంగా హింసించడంతోనే ఆత్మహత్యకు పాల్పడిందని తండ్రి దిటి రాజమల్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహంకాళి జాతర



అమ్మవారిని దర్శించుకుంటున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

రెబ్బెన, ఏప్రిల్ 13 : రెబ్బెన మండలం ఇందిరానగర్‌లో కొలువైన కనక దుర్గాదేవి స్వయంభూ మహంకాళి ఆలయంలో చైత్ర పౌర్ణమి సందర్భంగా రెండోరోజు ఆదివారం జాతరకు భక్తులు పోటెత్తారు. బోనంతో మొక్కులు చెల్లించుకునారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మోడెం తిరుపతిగౌడ్, ఆలయ ప్రధానార్చకుడు దేవర వినోద్‌స్వామి పాల్గొన్నారు.

మంచిర్యాలలో రోడ్డు ప్రమాదం

ఓ మైనర్ మృతి.., ఇద్దరు మైనర్లకు గాయాలు

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 13 : మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సంజీవయ్య కాలనీకి చెందిన దేవాన్ష్(10) మృతిచెందగా, మరో ఇద్దరు శ్రీయాన్ష్(17), సాయిసిద్ధార్థ్(15)కు తీవ్రగాయాలయ్యాయని పట్టణ ఎస్ఐ వినీత తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాలకు చెందిన ఈ ముగ్గురు బాలురు ఒకే బైక్‌పై గుడిపేట నుంచి మంచిర్యాల వైపు వస్తున్నారు. ఈ క్రమంలో మంచిర్యాల నుంచి వెళ్తున్న ఓ కారు హైలైఫ్ రెస్టారెంట్ సమీపంలోని మలుపు వద్ద యూటర్న్ తీసుకుంటుండగా, బైక్‌తో ఢీ కొట్టారు. ముగ్గురికీ తీవ్రగాయాలవగా, స్థానికులు దవాఖానకు తరలించారు. దేవాన్ష్ పరిస్థితి విషమించగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు. శ్రీయాన్స్, సాయిసిద్ధార్థను మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించారు. దేవాన్స్ తండ్రి దీపక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మెడికల్ కళాశాలకు మృతదేహం

దండేపల్లి, ఏప్రిల్ 13 : రెబ్బెన్‌పెల్లి గ్రామానికి చెందిన ముత్యం లక్ష్మీనారాయణ(65) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. అతడి కోరిక మేరకు మృతదేహాన్ని భార్య, కుమారులు మెడికల్ కళాశాలకు అప్పగించారు. రెండేళ్ల క్రితం సదాశయ ఫౌండేషన్ స్ఫూర్తితో లక్ష్మీనారాయణ తన శరీరాన్ని దానం చేసేందుకు ముందుకు వచ్చాడు. మరణాంతరం కూడా సమాజానికి ఉపయోగపడాలనే వీరి ఆలోచనను పలువురు అభినందిస్తున్నారు.

భరోసా లేని బతుకులు

- కాగజ్‌నగర్ మున్సిపాల్ కార్మికులకు అందని బెనిఫిట్స్
- వేతనాల నుంచి పీఎఫ్ కోత.. ఖాతాలో జమకాని నగదు
- విరమణ, మృతిచెందిన వారికి అందని ద్రాక్షగా ప్రయోజనాలు

కాగజ్‌నగర్ మున్సిపల్ కార్యాలయం

రక్షణ పరికరాలు లేకుండా విధులు నిర్వర్తిస్తున్న మహిళా కార్మికురాలు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 13 : కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న కార్మికుల బతుకులకు భరోసా లేకుండా పోతున్నది. ఏళ్ల తరబడి పనిచేస్తున్నా కార్మికులకు బెనిఫిట్స్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీలో 30 వార్డులుండగా, సుమారు 60 వేల జనాభా ఉన్నది. ఇక్కడ 175 మంది కాంట్రాక్టు కార్మికులు, 8 మంది ఎన్ఎంఆర్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో, పన్నులు వసూలు, శానిటేషన్, నీటి సరఫరా, వివిధ విభాగాల్లో కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. అయితే విరమణ పొందిన, అనారోగ్యం, ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికులకు బెనిఫిట్స్ అందక కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నెలనెలా వేతనాల నుంచి పీఎఫ్ కోత విధిస్తున్నప్పటికీ పీఎఫ్ ఖాతాలో జమ చేయకపోవడంతో బెనిఫిట్స్ అందని ద్రాక్షగానే ఉంది. అలాగే కుటుంబంలో కార్మికుడికి మాత్రమే వైద్యం అందుతున్నదని, మిగతా వారికి ఉచిత వైద్యం అందించడంలేదని వాపోతున్నారు. దీంతో ఆర్థికంగా నష్టపోతున్నామని అంటున్నారు. విరమణ కార్మికులకు పింఛన్ కూడా అందడం లేదని పేర్కొంటున్నారు. బెనిఫిట్స్ కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కార్మికులకు అందని బెనిఫిట్స్..

విరమణ, మృతి చెందిన కార్మికులకు ఇప్పటి వరకు ఎలాంటి బెనిఫిట్స్ అందలేదు. గణేశ్ నిమజ్జన నేపథ్యంలో మండలంలోని పెద్దవాగులో కాంట్రాక్టు కార్మికుడు నగేశ్ క్రేన్ ప్రమాదంలో మృతిచెందాడు. గతంలో శివ రామకృష్ణ, ఇప్ప మల్లు, అయిల్లా హరికుమార్, ముజమిల్ ఖాన్ అనారోగ్యంతో మృతిచెందారు. ఏళ్ల గడుస్తున్నా ఈ బాధిత కుటుంబాలకు బెనిఫిట్స్ అందక తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. బాబా, షేక్ మీరా, అబ్బాస్ రెండేళ్ల క్రితం విరమణ పొందగా, ఇప్పటి వరకు వారికి కూడా ఎలాంటి బెనిఫిట్స్ అందలేదు. రావల్సిన బెనిఫిట్స్, పింఛన్ కోసం కార్యాలయం చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదని వాపోతున్నారు.

రక్షణ పరికరాలు కరువు..

కార్మికులకు రక్షణ పరికరాలూ కరువయ్యాయి. దుమ్ము, దూలీ, తదితర ప్రమాదకర పరిస్థితిలో విధులు నిర్వర్తిస్తూ చెత్త సేకరిస్తున్నారు. పట్టణంలో నిత్యం సుమారు 20 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతున్నది. టాటాఎస్, ట్రాక్టర్ల ద్వారా డంప్‌యార్డుకు తరలిస్తున్నారు. వారికి షూ, గ్లౌజ్‌లు, యునిఫాం, సబ్బులు, నూనె తదితర రక్షణ సామగ్రి అందించకపోవడంతో కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే అనారోగ్య సమస్యలూ తలెత్తున్నాయని వాపోతున్నారు. గతంలో కొంత మందికి గాజు ముక్కలు, ఇనుప ముక్కలతో గాయాలైన సందర్భాలూ ఉన్నాయి. అధికారులు స్పందించి వెంటనే రక్షణ పరికరాలు అందించాలని కోరుతున్నారు.

❖ బెనిఫిట్స్ అందించాలి..

కార్మికులకు బెనిఫిట్స్ వెంటనే అందించాలి. ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు సకాలంలో బెనిఫిట్స్ అందక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అలాగే విరమణ పొందిన కార్మికులకు సైతం ఇప్పటి వరకు అందలేదు. జిల్లాస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు.

- శంకర్, కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకుడు, కాగజ్‌నగర్

రక్తదానంతో ప్రాణదాతలు కండి

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఏఎస్పీ చిత్తరంజన్ దాస్

వాంకిడి, ఏప్రిల్ 13 : ప్రాణాపాయంలో ఉన్నవారికి రక్తదానం చేసి, ప్రాణదాతలుగా నిలువాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ దాస్ పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సిద్ధార్థ యువజన సంఘం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సీఐ సత్యనారాయణ, రక్తనిధి వైద్యుడు అజ్మద్‌తో కలిసి ఏఎస్పీ ప్రారంభించారు. యువకులు సమాజసేవా కార్యక్రమంతో పాటు, ఉన్నతంగా చదువుకోవాలని సూచించారు. అప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని, మంచిని ఆకాంక్షించే యువతర శాతం పెరుగుతుందని పేర్కొన్నారు. అంతకుముందు ఏఎస్పీకి భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్, మండలాధ్యక్షుడు జయరాం, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్, ఉపాధ్యక్షుడు హంసరాజ్, సమాజ అధ్యక్షుడు విలాస్ రాజేంద్రప్రసాద్, ఎస్ఎస్‌డీ బాధ్యులు దుర్గం సందీప్ పుష్పగుచ్ఛం అందించి, స్వాగతం పలికారు. అంబేద్కర్ సంఘం కార్యదర్శి ప్రతాప్, కోశాధికారి విజయ్, నాయకులు శ్యామ్‌రావ్ దొండు జీ దుర్గే, రోషన్, అరుణ్, దుర్గం చింటూ, శివాజీ, విట్టల్, బల్వంత్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(యూ)లో చలివేంద్రం ప్రారంభం

సిర్పూర్(యూ), ఏప్రిల్ 13 : మండల కేంద్రంలో పోలీసు శాఖ తరపున ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఏఎస్పీ ప్రారంభించారు. అనంతరం ప్రజలతో కొంతసేపు ముచ్చటించారు. మండలంలో నెల కొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జైనూర్ సీఐ రమేశ్, ఎస్ఐ రామకృష్ణారావు, జైనూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, నాయకులు కుమ్ర భీంరావ్, భుజంగ్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాల అర్బన్ : గురువులతో 2001-02 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు



హాజీపూర్ : ఉపాధ్యాయులతో 1999-00 బ్యాచ్ విద్యార్థులు

అ 'పూర్వ' సమ్మేళనాలు

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 13 : మంచిర్యాలలోని బాలుర ఉన్నత పాఠశాల 2001-02 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం జడ్పీ బాలుర హైస్కూల్‌లో అ'పూర్వ' సమ్మేళనం ద్వారా ఒక్కచోట కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. గురువులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందించారు. ఇదే బ్యాచ్‌కు చెందిన కరీంనగర్ ఎస్‌బీలో సీఐగా విధులు నిర్వహిస్తున్న బగ్గని శ్రీనివాస్, సురేశ్, రామకృష్ణ, ముజ్జు, మనోహర్, అబ్బాస్, రషీద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా, పాఠశాలకు రూ.10 వేల విలువ గల కుర్చీలు అందించారు. ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ భీరయ్య, కన్నయ్య, సత్యనారాయణ, నర్సయ్య, సత్తయ్య, స్వయంప్రభావతి, విశ్వనాథం, షరీఫ్, గణపతి రెడ్డి, జమున రాణి, గాంధీ, రాములు, సుబ్బలక్ష్మి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో..

హాజీపూర్, ఏప్రిల్ 13 : హాజీపూర్ మండలం పడ్తన్‌పల్లి జీపీ పరిధి చొక్కారాం నగర్‌లోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం 1999-2000 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు అ'పూర్వ' సమ్మేళనం నిర్వహించారు. 25 ఏండ్ల తర్వాత ఒకే చోట చేరిన విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగ క్షేమాలు తెలుసుకొన్నారు. పలువురు మృతి చెందగా, వారికి నివాళులర్పించారు. అనంతరం గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల కోర్ కమిటీ సభ్యులు కొట్టె ప్రవీణ్, కిరణ్, సులోచన, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మందమర్రి బాలికల పాఠశాలలో..

మందమర్రి, ఏప్రిల్ 13 : మందమర్రి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల 2000-01 పదోతరగతి విద్యార్థినుల ఆత్మీయ సమ్మేళనం అలరించింది. జ్ఞాపకాలను గుర్తు చేసుకొని మురిసిపోయారు. ఆనాటి గురువులను సన్మానించారు. ఉపాధ్యాయులు నాగేశ్వర్ రావు, స్వామి, గురుప్రసాద్, రాజలింగు, రామస్వామి, రమాదేవి, జ్యోతి పాల్గొన్నారు.

'నేడు మంచిర్యాలకు డిప్యూటీ సీఎం, మంత్రుల రాక'

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 13 : డిప్యూటీ జీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్ సోమవారం మంచిర్యాలకు వస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖతో కలిసి మాట్లాడారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఐబీ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని, రాళ్లళ్ళవాగు పక్కన కరకట్ట నిర్మాణంకు శంఖుస్థాపనతో పాటు, పలు పథకాలకు శ్రీకారం చూడతారని, మాతా శిశు ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తారని తెలిపారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేశ్, టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి ప్రభాకర్, పట్టణాధ్యక్షుడు తూముల నరేశ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రామగిరి భానేశ్, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు గజ్జెల హేమలత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత ఫిట్‌నెస్‌పై శ్రద్ధ చూపాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఏప్రిల్ 13 : యువతతో పాటు ప్రతి ఒక్కరూ ఫిట్‌నెస్‌పై శ్రద్ధ చూపాలని జాతీయ ఓబీసీ చైర్మన్ హన్స్‌రాజ్ ఆహిర్ అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాంద్రే విశాల్ ఏర్పాటుచేసిన జిమ్‌ను ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు, జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ముందుగా జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనను కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే మర్యాద పూర్వకంగా కలిశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ మల్లికార్జున్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్, యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి, మాలి సంఘం రాష్ట్ర నాయకుడు శంకర్ తదితరులున్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 13 : హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీంతో ఆ పార్టీ నాయకులు ప్రజల్లో తిరిగే పరిస్థితి లేకుండా పోయిందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు విమర్శించారు. సీసీసీ కార్నర్ వద్ద ఆదివారం అంబేద్కర్ విగ్రహం శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం అనంతరం నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జై బాపు, జై భీమ్ నినాదంతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు పాదయాత్రలు చేస్తున్నారని, అంబేద్కర్‌ను అవమానించిన ఆ పార్టీకి జైభీమ్ అనే అర్హతలేదని స్పష్టం చేశారు. బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, నాయకులు దుర్గం అశోక్, శ్రీదేవి, పెద్దపల్లి పురుషోత్తం, హేమాజీ, ముఖేశ్‌గౌడ్, నస్పూర్ పట్టణ అధ్యక్షుడు సత్రం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావం

కాగజ్‌నగర్, ఏప్రిల్ 13 : కాగజ్‌నగర్‌లో టీఎస్ యుటీఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బాజీ ఖాన్, శిరీష, సాయికుమార్, సురేశ్, జహీర్, విజయ్, రాజశేఖర్, ప్రవళిక, రష్మిక, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

బెల్లంపల్లి, ఏప్రిల్ 13 : అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య అన్నారు. జనహిత అన్నపూర్ణ నాల్గో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీశ్, ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి, సహాయ కార్యదర్శి పంతంగి సంతోష్, గౌరవ సలహాదారులు మురుకూరి బాలాజీ, కందుల రాజన్న, సింగతి తిరుమల్, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, మెరుగు దేవయ్య, నిచ్చకోల గురుస్వామి పాల్గొన్నారు.

దేశీదారు పట్టివేత

బెల్లంపల్లి, ఏప్రిల్ 13 : పట్టణంలోని రైల్వేస్టేషన్ ముందు అక్రమంగా దేశీదారు విక్రయిస్తున్న మహిళను ఆదివారం అరెస్ట్ చేసినట్లు టూ టౌన్ ఎస్ఐ మహేందర్ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు రైల్వేస్టేషన్ ఏరియాలో తనిఖీ చేపట్టగా, కోట సారమ్మ వద్ద తొమ్మిది లీటర్ల దేశీదారు లభ్యమైందని పేర్కొన్నారు. స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

వాకర్స్ అసోసియేషన్ కమిటీ

మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 13 : మంచిర్యాలలోని రామని చెరువు కట్ట వాకర్స్ అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడిగా మొగిలి తిరుపతి, గౌరవాధ్యక్షుడిగా కనుకుంట్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా ముష్కె మల్లేశ్, కోశాధికారిగా ప్రవీణ్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ సలహా కమిటీ సభ్యులు కర్రె లచ్చన్న, పేరం రాజయ్య, విజయ్‌కుమార్, సుధాకర్, రంగు రాజేశం, కైలాసం, పాషా, అంజయ్య, జనార్దన్‌గౌడ్, వీరాస్వామి, శశిపాల్‌రెడ్డి, మన్మధరెడ్డి, జనార్దన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హాల్ టిక్కెట్లు తీసుకోండి

దండేపల్లి, ఏప్రిల్13 : ఓపెన్ టెన్త్ పరీక్షలు 20 నుంచి ప్రారంభమవనుండగా, అభ్యాసకులు దండేపల్లి ఉన్నత పాఠశాల నుంచి హాల్ టిక్కెట్లు తీసుకోవాలని ఓపెన్ స్కూల్ సహ సమన్వయకర్త సంగర్తి రాజేశ్వర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్ టిక్కెట్లను మీసేవ, ఆన్‌లైన్ కేంద్రాల్లో కూడా డౌన్‌లోడ్ చేసుకోచ్చని పేర్కొన్నారు.

జార్జిరెడ్డి వర్ధంతి

నస్పూర్, ఏప్రిల్ 13 : మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం జార్జిరెడ్డి వర్ధంతిని పీడీఎస్‌యూ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ జార్జ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సికిందర్, శశికుమార్, మధు, మోహన్, నిరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కన్న కొడుకు మృతదేహాన్ని నదిలో పడేసిన తండ్రి

- పోలీసుల దర్యాప్తులో బయటపడ్డ వైనం

కాగజ్‌నగర్, ఏప్రిల్ 13 : కన్న కొడుకు చనిపోయాడన్న బాధ కూడా లేకుండా మృతదేహాన్ని నదిలో పడేసాడో ఓ కసాయి తండ్రి. ఈ హృదయ విధారక